సూర్య
www.suryaa.com
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
శుక్రవారం,26 జూలై 2024




## చిన్న వెంకన్న హుండీ ఆదాయం రూ.2కోట్ల 41లక్ష 72వేలు



**ద్వారకాతిరుమల,మేజర్‌న్యూస్:** చిన్న వెంకన్న ఆలయహుండిలెక్కింపు గురువారం ఉదయం అత్యంత కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లుతో ప్రమోద కళ్యాణ మండపంలో హుండీ లెక్కించగా 28 రోజులకు గాను భక్తులు సమర్పించిన నగదు రూపేణా రూ2కోటి 41లక్షల72 వేల 018లు కానుకలు రూపేనా బంగారం 401 గ్రాములు వెండి 6 కేజీల 222 గ్రాములు అలాగే పాతవి 500 నోట్లు(12),1000నోట్లు (1),2000(82) వెరశి1లక్ష 71 వెయ్య లభ్యమైనట్లు అలాగే 16 పలు విదేశీ కరెన్సీ కూడా లభ్యమైనట్లు ఆలయ ఈ ఓ వేంద్ర త్రినాథరావు తెలిపారు.ఈ క్రమంలో అని విభాగాల ఆలయ ఏఈవోలు సూపరింటెండెంట్‌లు ,సిబ్బంది సేవకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే నాయకర్‌తో సెక్యూరిటి పోలీస్ టెక్నిక్ బోర్డు సిబ్బంది భేటీ



**అమరావతి/నరసాపురం,మేజర్ న్యూస్ :** అమరావతిలో గురువారం కళింగపట్నం, విశాఖపట్నం, కాకినాడ, గుంటూరు, కృష్ణా, నెల్లూరు జిల్లాల ఆంధ్రప్రదేశ్ కోస్టల్ సెక్యూరిటీ పోలీస్ టెక్నిక్ బోర్డ్ సిబ్బంది నరసాపురం నియోజకవర్గ శాసన సభ్యులు బొమ్మిడి నాయకర్‌ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు ఎదుర్కొంటున్న సమస్యలపై వినతి పత్రం అందజేసారు. ఈ సందర్భంగా నాయకర్ మాట్లాడుతూ ఈ సమస్యలను సిఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కారం అయ్యేలా కృషి చేస్తాను అని హామీ ఇచ్చారు.

# ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలి

**- వరద ప్రమాదం తగ్గే వరకు అప్రమత్తంగా ఉండాలి**
**నీటి ఉధృతి ఉన్న కాజ్‌వేలు మూసి వేయాలి**
**- అధికారులకు కలెక్టర్ ఆదేశం**



**ఏలూరు,మేజర్ న్యూస్ :** జిల్లాలో గోదావరి నదికి వరద ఉధృతి మళ్ళీ పెరుగుతున్న దృష్ట్యా ముంపు ప్రమాదం ఉన్న లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. భద్రాచలం వద్ద గోదావరి నదికి వరద నీటి మట్టం గురువారం సాయంత్రానికి 48. 6 అడుగులకు చేరుకోవడంతోరెండవ ప్రమాద హెచ్చరిక కొనసాగుతున్నదని,ఏలూరు జిల్లాలోని కుక్కునూరు, వేలేరుపాడు మండలాల్లోని వరద ముంపు ప్రమాదం కలిగిన గ్రామాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి, సహాయక కేంద్రాలలో ఉంచాలన్నారు. సహాయక కేంద్రాలకు దూరంగా ఉన్నవారికి వారి కోరిక మేరకు, రహదారి సౌకర్యం లేని గ్రామాల ప్రజలకు నిత్యావసర సరుకులు వారి ఇళ్లకు పంపాలన్నారు. వరద సహాయ కార్యక్రమాలు సక్రమంగా నిర్వహించాలన్నారు. వరద ప్రమాదం తగ్గే వరకు అధికారులందరూ అప్రమత్తం ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. వాగులవద్ద నీటి ప్రవాహం ఎక్కువగా ఉన్నందున, కాజ్ వేల వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలనీ, నీటిఉధృతి ఎక్కువగాఉన్నకాజ్‌వేలపైప్రజలు ప్రయాణించకుండా బారీకేడ్లతో మూసివేయాలన్నారు.ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ వెట్రిసెల్వి ఆదేశించారు.

# హాస్టళ్లలో విద్యార్థులకు మెరుగైన వసతులు

**- ఎస్సీ,ఎస్టీ,బీసీ సంక్షేమ శాఖల అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశం**



**భీమవరం,మేజర్ న్యూస్:** స్థానిక కలెక్టర్ ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సంక్షేమ వసతి గృహాల అత్యవసర మరమత్తులపై ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ శాఖల అధికారులతో గురువారం సమీక్షించారు. సంక్షేమ వసతి గృహాల్లో వసతి పొందుతున్న విద్యార్థులకు చదువుతోపాటు, మెరుగైన వసతి కల్పించేందుకు సంబంధిత శాఖల అధికారులు కృషి చేయాలన్నారు. జిల్లాలో మొత్తం 46 ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ వసతి గృహాలు నిర్వహిస్తుండగా, వీటిలో 35 వసతి గృహాలు ప్రభుత్వ భవనాల్లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వీటిలో ఎస్సీ 25, బిసి 09, ఎస్టి 01 వసతి గృహాల్లో ఉన్నాయని,వీటిలో మరమ్మత్తులను చేపట్టుటకు సుమారు రూ. 2.65 కోట్ల అంచనాలతో గృహ నిర్మాణ శాఖ ప్రతిపాదన తయారు చేసే సమర్పించడం జరిగిందన్నారు. ఎస్సీ వెల్ఫేర్‌కు సంబంధించి తాడేపల్లిగూడెం పరిమళ,తణుకు బాలికలు,పాలకొల్లు ఆనంద నిలయం, పెంటపాడు బాయ్స్ అండ్ గర్ల్స్ వసతి గృహాలు,బీసీ వెల్ఫేర్‌కు సంబంధించి కాళీపట్నం,పాతపాడు వసతి గృహాలు, ఎస్టి వెల్ఫేర్‌కు సంబంధించి భీమవరం వసతిగృహం మరమ్మత్తులను అత్యవసరంగా చేపట్టాల్సి ఉందని సంబంధిత శాఖల అధికారులు కలెక్టర్ కు వివరించారు.

ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి జె.ఉదయ భాస్కరరావు, జిల్లా గృహనిర్మాణశాఖ ఈఈజి.పిచ్చయ్య, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ అధికారి జివిఆర్ కెఎస్ఎస్ గణపతి రావు,సాంఘిక సంక్షేమ శాఖ సూపరింటెండెంట్ ఎస్.సత్య నారాయణ, సోషల్ వెల్ఫేర్ హెచ్‌డబ్ల్యుఓ భానుమణి, ట్రైబల్ వెల్ఫేర్ హెచ్.డబ్ల్యూ.ఓ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## వరద బాధితులకు టిడిపి నేతలచే అన్నదానం




**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్:**తాడేపల్లిగూడెం మండలం లో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఆరుళ్ళ,నందమూరు గ్రామల్లో ఎర్ర కాలువ వరదల వల్ల నీట మునిగిన ఇళ్లల్లోని ప్రజలకు తెలుగుదేశం నాయకులు భోజనాలు ఏర్పాటు చేశారు. పెదతాడేపల్లి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పసుమర్తి చందు సహకారంతో భోజనాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి వలవల మల్లిఖార్జున రావు(బాబ్జీ) పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఖజానాను ఖాళీ చేసిన జగన్ పనులు మనలను ఇప్పటికే వెంటాడుతూనే ఉన్నాయి. పంట నష్టపోయిన ప్రతి ఒక్క రైతును ఆదుకోవాలి అని కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వానికి విన్నవించే ఉన్నాము. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తప్పనిసరిగా ప్రజలకు న్యాయబద్ధంగా చేస్తాయని బాబ్జి అన్నారు. ఈ కార్యక్రమంలో పోతుల అన్నవరం, పరిమి సురేష్, ఎరుబండి సతీష్, ముప్పిడి రమేష్, నాగేశ్వరావు, శనగన రాంబాబు, బెజవాడ శ్రీను, గణపతి, చిట్టిబాబు, తాడేపల్లిగూడెం రూరల్‌మండలం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్టానికి అన్యాయం చేస్తున్న కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం




**ఏలూరు,మేజర్ న్యూస్:** రాష్ట్రం ఎంపీల మద్దతుతోనే నేడు కేంద్ర ప్రభుత్వం నడుస్తున్న రాష్ట్రానికి కేంద్ర బిజెపి ప్రభుత్వం అన్యాయమే చేస్తున్నదని సిపిఎం, సిపిఐ పార్టీలు విమర్శించాయి. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో ఆంధ్ర రాష్టానికి తీవ్ర అన్యాయం జరిగిందని నిరసిస్తూ సిపిఎం, సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో గురువారం ఉదయం ఏలూరు పాత బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ ఏలూరు సమితి కార్యదర్శి యు హేమ శంకర్ అధ్యక్షత జరిగిన దర్ణలో సిపిఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య, సిపిఎం ఏలూరు నగర కార్యదర్శి పి కిషోర్,సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డేగ ప్రభాకర్ మాట్లాడుతూ పార్లమెంట్లో నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ ఆంధ్ర రాష్ట్రానికి ద్రోహం చేసే విధంగా ఉన్నదని దుయ్యబట్టారు. 2014 నుండి రాష్ట్రానికి ప్రత్యేక హోదా అమలు చేయకపోగా, గడిచిన 10 సంవత్సరాలు విభజన చట్టం హామీలు ఏమీ బిజెపి అమలు చేయలేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి జిల్లా గౌరవధ్యక్షుడు బండి వెంకటేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పీవీరామకృష్ణ సిపిఎం నాయకులు బి జగన్నాథ రావు, జిరవి కిషోర్,వైఎస్కనకరావు,ఎం ఇసాక్,కోటేశ్వర రావు,జి శారద,మీసాల సత్యం,సిహెచ్ పయిడియ్య,ఠాగూర్ రాజా, యేసుబాబు,రాజశేఖర్,సిద్ధార్థ,మొహిద్దీన్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు కొండేటి బేబి,ఏలూరు ఏరియా కార్యవర్గ సభ్యులు కొల్లూరి సుధా రాణి,మావూరి విజయ, ఎం.ఏ.హకీమ్, అడ్డగర్ల లక్ష్మీ ఇందిరా,తెర్లాపు శ్రీను,పార్టీ సభ్యులు కొండేటి రాంబాబు,సాయన అభిలాష్ కుమార్, గొర్లి స్వాతి,ఉప్పులూరి లక్ష్మీ, భవాని, జ్యోతి మేరీ, రషీద్, మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వర్మా శ్యామల,మన్నవ యామిని, తదితరులు పాల్గొన్నారు.

## 27న ఛలో పొన్నూరు జయప్రదం చేయండి



**ఏలూరు,మేజర్ న్యూస్:** దళితుల ఆత్మగౌరవ పోరాట యోధుడు, కవి,రచయిత అభినవ అంబేద్కర్ డాక్టర్ కత్తి పద్మారావు 71 వ పుట్టినరోజు ఈ నెల 27 వ తేదీ శనివారం ఉదయం 10 గంటలకు జరగబోతున్న సందర్భంగా గుంటూరు జిల్లా పొన్నూరు గ్రామంలో డాక్టర్ కత్తి పద్మారావు జన్మదిన వేడుకలు ,పుస్తకావిషణ కార్యక్రమాలు జరగనున్నాయని నేతల రమేష్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా ఏలూరు కొత్త రోడ్ల గల నవ సమాజ సొసైటీ కార్యాలయంలో ఛలో పొన్నూరు కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి రిటైర్డ్ డిఈఈ గరికిముక్కు వెంకటే శ్వరరావు దళిత బహుజన నాయకులు భూపతి అప్పారావు కొత్తల పూర్ణ మల్లికార్జున్ ఎన్కో రమేష్ గోపీనాథ్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# పెరుగుతున్న గోదావరి వరద

**- అధికారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**
**- పునరావాస కేంద్రాలకు తరలించాలి : జెసి ధాత్రిరెడ్డి**





**వేలేరుపాడు,మేజర్‌న్యూస్ :** భద్రాచలం వద్దపెరుగుతున్న గోదావరి నది రెండవ ప్రమాద హెచ్చరిక జారీ చేయడం జరిగిందని తద్వారా అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం వేలేరుపాడు మండలం కరుటూరు గ్రామంలోని ప్రజలను కలిసి గోదావరి నది ప్రమాద హెచ్చరికపై అప్రమత్తంగా ఉండాలని జేసీ చెప్పారు. వరద మరింత పెరిగే అవకాశం ఉందని, జిల్లా అధికార యంత్రాంగం అంతా మీకు సేవ చేసేందుకు ఉన్నారని, కావున ప్రజలందరూ వరద సహాయక కేంద్రాలను రావాలని సూచించారు. ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వేలేరుపాడు తహశీల్దారు కార్యాలయంలో వరదలు ప్రత్యేక అధికారులతో టెలి కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించారు. ఈ సమావేశంలో లోతట్టు గ్రామాల ప్రజలు తక్షణమే ప్రభుత్వం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు వెళ్లడానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో అధికారులు అప్రమత్తంగా ఉండి ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ గ్రామాల ప్రజలను అప్రమత్తం చేయాలని తెలిపారు. పునరావాస కేంద్రంలో ప్రజలకు అవసరమైన త్రాగునీరు,నిత్యావసర వస్తువులు అందించాలన్నారు.పశువులకు ఆహారం అందించాలని, పునరావాస కేంద్రాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా చూడాలన్నారు. సహాయ కేంద్రాలలో తాత్కాలిక మరుగుదొడ్లు, వైద్య శిబిరాలు, ఏర్పాటు తదితర ఏర్పాట్లపై జాయింట్ కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో జంగారెడ్డిగూడెం ఆర్డిఓ కె.అద్దయ్య, జెడ్పి సిఇఓ కె. సుబ్బారావు, సివిల్ సప్లైయిస్ జిల్లా మేనేజరు మంజూ భార్గవి, జిల్లా పౌర సరఫరాల అధికారి ఆర్.ఎస్.ఎస్. రాజు, తదితరులు ఉన్నారు.

# మినీ అంగన్వాడీ కేంద్రాలను అప్ గ్రేడ్ చేయాలి


**- మంత్రి సంధ్యారాణికి ఏలూరు జిల్లా మినీ అంగన్వాడీ వర్కర్స్ వినతి**



**అమరావతి/ఏలూరు,మేజర్ న్యూస్:** రాష్ట్రవ్యాప్తంగా గత 15 సంవత్సరాలుగా మినీ అంగనవాడిలుగా పనిచేస్తు, గతంలో తక్కువ జనాభా ఉన్న ప్రాంతాలలో మినీ అంగన్వాడీ కేంద్రాలుగా ఇచ్చి ఉన్నారని, నేడు మెయిన్ అంగన్వాడీ కేంద్రాలతో పాటు మినీ అంగనవాడి కేంద్రాల వర్కర్ కు అధిక పని ఒత్తిడి భారం పెరిగిందని ఏపీ మినీ అంగన్వాడి వర్కర్స్ అసోసియేషన్ సంఘ సభ్యులు రాష్ట్ర మహిళాభివృద్ధి,శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణికి వినతి పత్రాన్ని అందజేశారు. మా సమస్యలను గత ప్రభుత్వంలో అనేకమార్లు కలిసి వినతి పత్రాలను అందజేశామని వారు సానుకూలంగా స్పందించి మెయిన్ సెంటర్స్ చేస్తామని హామీ ఇచ్చి సర్వే కూడా చేశారన్నారు. కానీ ఇప్పటివరకు కార్యరూపం దాల్చలేదన్నారు. పక్క రాష్ట్రమైన తెలంగాణలో గత సంవత్సరం మినీ అంగన్వాడీ కేంద్రాలను మెయిన్ అంగన్వాడి కేంద్రాలుగా అప్ గ్రేడ్ చేశారన్నారు. ఇదే మన రాష్ట్రంలో 7000 రూపాయలుతో చాలీచాలని జీతభత్యాలతో,పనిభారం పెరగడంతో మినీ అంగన్వాడి టీచరుగా, వర్కర్స్ గా వారాంతపు సెలవు కూడా లేకుండా పనిచేయడం భారంగా ఉందని మంత్రికి విజ్ఞప్తి చేశారు. ఇలా మినీ అంగన్వాడీ వర్కర్స్ గా ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నామని ఈ మినీ అంగన్వాడి కేంద్రాలను మెయిన్ అంగన్వాడి కేంద్రాలుగా అప్ గ్రేడ్ చేయాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు. మంత్రి ని కలిసిన వారిలో ఏలూరు జిల్లా మినీ అంగన్వాడీ వర్కర్స్ పి సుభాషిణి, జి రామలక్ష్మి,ఎన్ నిర్మల, ఆర్ ప్రసన్న, సత్య జ్యోతి, సరోజిని, రత్నకుమారి, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# 'ఓర్చుకోమ్మా, తగ్గిపోతుంది - నేను ఉన్నానుగా'

**- కాలిన గాయాలతో చికిత్స పొందుతున్న బాలుడికి ఎమ్మెల్యే చింతమనేని భరోసా**



**ఏలూరు,మేజర్‌న్యూస్:** బాగా నొప్పిగా ఉంది' అంటూ కాలిన గాయాలతో దీనంగా చెప్పిన బాలుడితో "ఓర్చుకొమ్మా, తగ్గిపోతుంది - నేను ఉన్నానుగా" అంటూ ధైర్యం చెప్పిన దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఏలూరులోని ఒక ప్రైవేట్ విద్యా సంస్థ హాస్టల్ లో 7వ తరగతి చదువుతున్న బాలుడిపై, బుధవారం నాడు నిద్రిస్తుండగా సహవిద్యార్థిచేసిన పెట్రోల్ దాడిలో తీవ్రంగా గాయపడిన బాలుడు ఏలూరులోని ప్రయివేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు బాలుడిని ఆయన పరామర్శించారు.

గాయాల తీవ్రత, బాలుడికి అందుతున్న వైద్య సేవలు, ఘటన వివరాలపై బాలుడి బంధువులను అడిగి ఆరా తీసి మెరుగైన వైద్యం కోసం ఏలూరు సర్వజన ఆసుపత్రికి తరలించాలని చింతమనేని ఆదేశించారు. తక్షణమే మెరుగైన వైద్య సేవలు అందేలా చూడాలని సర్వజన ఆసుపత్రి వైద్యులకు సూచించారు. ఘటనపై తక్షణమే పూర్తి స్థాయి విచారణ చేసి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ప్రభాకర్ అదేశించారు.

**- ప్రాథమిక సమాచారం ఆధారంగా ఘటన నేపథ్యం** -ఏలూరు రూరల్ మండలం గుడివాక లంక గ్రామానికి చెందిన ఓ బాలుడు 3వారాల క్రితం ఏలూరులోని ప్రయివేట్ విద్యా సంస్థలో 7వ తరగతిలో చేరి, అదే స్కూల్ కి చెందిన హాస్టల్ లో ఉంటున్నాడు. 2వారాల క్రితం పశ్చిమగోదావరి జిల్లా ఉండి మండలం చెరుకువాడ గ్రామానికి చెందిన మరో బాలుడు కూడా అదే హాస్టల్ లో చేరగా అతనికి హాస్టల్ లో ఉండటం ఇష్టం లేకనే సహా విద్యార్థి అయినా గుడివాక లంక బాలుడిపై ఉద్దేశ్య పూర్వకంగా పెట్రోల్ పోసి నిప్పు అంటించినట్లు ప్రాథమిక సమాచారం కాగా...ఘటనను దారి తీసిన పరిస్థితులపై ఏలూరు త్రీ టౌన్ పోలీసులు సహా సంబంధిత శాఖల అధికారుల ఆధ్వర్యంలో సమగ్ర విచారణ చేస్తున్నారు.

# నేడు కోటదిబ్బ సబ్ స్టేషన్‌లో విద్యుత్ సరఫరా నిలిపివేత

**ఏలూరు,మేజర్ న్యూస్:** ఈనెల 26వ తేదీ శుక్రవారం ఏలూరు 1 వ పట్టణంలో గల కోటదిబ్బ సబ్ స్టేషన్ పరిదిలో విద్యుత్ లైన్ల దగ్గరగా గల చెట్ల కొమ్మల తొలగింపు,విద్యుత్ లైన్ల వార్షిక మరమత్తుల నిమిత్తం ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలుపదల చేయబడునని ఎపిఇపిడిసిఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు జెపిబి నటరాజన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ సమయంలో కోటదిబ్బ సబ్ స్టేషన్ పరిధిలో గల వైభవ్ పోర్ట్ ఏరియా,అగ్రహారం,వెన్నవల్లివారిపేట,నవాబ్ పేట, సత్యనారాయణ పేట, లంబాడి పేట,భావిశెట్టివారి నల్లదిబ్బ,కెనాల్ రోడ్ పరిసర ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపి వేయబడునన్నారు.

## దత్తత తీసుకున్న బాలుడుపై విరుచుకుపడ్డ కసాయి తల్లిదండ్రులు





**ఏలూరు,మేజర్ న్యూస్:** దత్తత తీసుకున్న బాలుడుపై విరుచుకుపడ్డ కసాయి తల్లిదండ్రులు. పెంచుకున్న తల్లిదండ్రులు హింసించడంతో భయభ్రాంతులకు గురైన బాలుడు గృహం నుండి పారిపోయి వచ్చిన వైనం. స్థానిక రిజిస్ట్రార్ ఆఫీస్ రోడ్డు డీఈఓ ఆఫీస్ ఎదురుగా ఉన్న కాంప్లెక్స్ పరిధిలో బాలుడు ఉన్నట్టు సమాచారం. అధికారులు స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాల్సిందిగా స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు. బాలుడు ఒంటిపై తీవ్ర గాయాలుతో పాటు జ్వరంతో ఇబ్బంది పడుతున్నాడని సమాచారం.కాగా సోషల్ మీడియాలో ఈ విషయం ఫోటోలతో సహా రావడంతో జిల్లా బాలల సంరక్షణ అధికారి సూర్యచక్రవేణి వెంటనే స్పందించారు.ఆ బాలుడు ఉన్న ప్రాంతానికి చేరుకోని వివరాలు సేకరించారు. బాలుడి సంరక్షణ గురించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.

## తంగెళ్ళమూడిలో ఘనంగా బాబా వారికి శాకంబరి అలంకరణ




**ఏలూరు,మేజర్ న్యూస్:** స్థానిక తంగెళ్లమూడి 49వ డివిజన్ బూడిద అప్పన్న వారి వీధిలో షిరిడి సాయిబాబా మందిరంలో గురువు వాసా ప్రసాద్ రావు ఆధ్వర్యంలో బాబా వారికి కాయగూరలతో శాకంబరి బాబాగా వివిధ పుష్పాలతో విశేష అలంకరణ చేశారు. అర్చకులు అందెల శోభన్ బాబు సాయి బాబా వారికి పంచామృత అభిషేకాలు నిర్వహించారు.మందిరానికి విచ్చే సిన భక్తులతో బాబా వారికి నీరాజనా మంత్రపుష్పాలు సమర్పిం చారు.అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్న వారి గోత్రనామాలతో అష్టోత్తర పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణమంతా బాబా వారి నామస్మరణతో మారుమ్రోగింది.విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదాలు వితరణ చేశారు.

## వరద బాధితుల కోసం సిపిఎం విరాళాల సేకరణ



**ఏలూరు,మేజర్ న్యూస్:** గత వారం రోజులుగా కురిసిన భారీ వర్షాలకు వరదలకు గురైన బాధితుల కోసం సిపిఎం పార్టీ విరాళాలు సేకరణ ప్రారంభించింది. పోలవరం ప్రాజెక్టు ముంపు గ్రామాలు కుక్కునూరు, వేలేరుపాడు మండలాల్లో 25 గ్రామాలు పైగా వరద తాకిడికి గురయ్యాయని సిపిఎం ఏలూరు నగర కార్యదర్శి పికిషోర్ అన్నారు. ప్రస్తుతం అక్కడి ప్రజానీకం కొండలమీద, గుట్టల మీద, ప్రభుత్వం ఏర్పాటు చేసిన శిబిరాల్లో తలదాచుకుంటున్నారని అన్నారు. రాష్ట్ర ప్రజల అవసరాల కోసం నిర్మితమవుతున్న పోలవరం ప్రాజెక్టు వల్ల ఆ చుట్టుపక్కల ప్రజానీకం ప్రతి యేటా ఈ వరద బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వరద బాధితుల సహాయార్థం సిపిఎం పార్టీ ఏలూరు పవర్ పేట,ఆర్ఆర్ పేట ప్రాంతాల్లో మార్కెట్ నందు విరాళాల సేకరించగా రూ.6,750 వచ్చిందని తెలిపారు. ఈ మొత్తాన్ని పార్టీ జిల్లా కమిటీ ద్వారా నిర్వాసిత గ్రామాలకు నిత్యవ సర సరుకుల పంపిణీ నిమిత్తం అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు బి.జగన్నాథ రావు,వీ సాయి బాబు, ఎం.ఇసాక్,జె.గోపి,జి.శారద,ఎం.సత్యనారాయణ, పి.దుర్గాప్రసాద్, ఠాగూర్ లెనిన్,ఏసుబాబు,అల్లం వెంకటేశ్వరరావు, బి.త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రేరణకు ఎంపికైన అనుశ్రీకి అభినందనలు తెలిపిన ఎంపీ పుట్టా మహేష్



**న్యూఢిల్లీ/ఏలూరు,మేజర్ న్యూస్:** జాతీయ స్థాయి శిక్షణ కార్యక్రమం 'ప్రేరణ"కు ఎంపికైన ఏలూరుకు చెందిన కుమారి అనుశ్రీని ఏలూరు పార్లమెంట్ సభ్యులు పుట్టా మహేష్ కుమార్ అభినందిం చారు. భారతదేశ వ్యాప్తంగా 10 జిల్లాల నుండి 20 మందిని ఎంపిక చేయగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి ఏలూరు జిల్లాకు చెందిన అనుశ్రీ ఎంపిక కావటం ఏలూరు జిల్లా ప్రజలకు గర్వకారణమని ఎంపీ పేర్కొన్నారు. ప్రేరణ అనేది యువతలో సాధికారత కల్పించే, రూపాంతరమైన, అనుభవపూర్వక అభ్యాస కార్యక్రమం అని తెలిపారు.

సూర్య
www.suryaa.com
పశ్చిమ గోదావరి
శుక్రవారం,
26 జూలై 2024



# కౌలు రైతులు తప్పనిసరిగా గుర్తింపు కార్డులు పొందాలి



**– వ్యవసాయశాఖ ఏడిఏ జి.వెంకట మణి**

**ముదినేపల్లి,మేజర్ న్యూస్ :** కౌలు రైతులు రెవెన్యూ అధికారుల నుండి తప్పనిసరిగా గుర్తింపు కార్డులు పొందాలని వ్యవసాయశాఖ ఏడిఏ జి వెంకటమణి రైతులకు సూచించారు. మండలంలో ఊటుకూరు,వణుదుర్రు,వాడవల్లిలో వ్యవసాయశాఖ అధికారుల బృందం పర్యటించింది. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ వ్యవసాయశాఖ ద్వారా పొందే వివిధ పథకాలకు పంటనమోదు , సబ్సిడీపై యంత్రపరికరాలు,బ్యాంక్ రుణాలు పొందేందుకు,ధాన్యం కొనుగోలు,పంటనష్టం తదితర వాటికి సబ్సిడీ పొందేందుకు కౌలు రైతులు అర్హత పొందెందుకు గుర్తింపు కార్డులు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో మండలం వ్యవసాయశాఖ అధికారి బి వేణు మాధవ్,విఏఏలు ,ఒవెన్యూ అధికారు ,రైతులు పాల్గొన్నారు.

# వరద ముంపు కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ



**వేలేరుపాడు,మేజర్ న్యూస్ :** జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి వారి ఆదేశాల మేరకు వేలేరుపాడు మండలం వరద ప్రభావిత గ్రామాలు చిగురుమామిడి, బొల్లపల్లి, కొట్టూరు, నందిమిగొమ్ము, సుధాగొంపు, శ్రీరాంపురం, తోటకర్రు గొమ్ము కాలనీ, రుద్రమకోట గ్రామాల్లో ఉన్న కుటుంబాలకు గురువారం నిత్యావసర వస్తువులైన బియ్యం, కందిపప్పు, పామాయిల్, కూరగాయలు, ఉల్లిపాయలు, సంబంధించి ట్రాక్టర్ల ద్వారా గ్రామాల్లో ప్రజలకు అందించడం జరుగుతుందని జంగారెడ్డిగూడెం ఆర్డీవో కె. అద్దయ్య తెలిపారు.

# ఆపదలో ఉన్నవారికి ఆపన్న హస్తం అందించటమే కతోలిక పీఠం లక్ష్యం






**– ఏలూరు పీఠాధిపతి డా.జయరావు,**
**డైరెక్టర్ ఫాదర్ ఇమ్మానియేలు**

**ఏలూరు,మేజర్‌న్యూస్:** ఆపదఅంటే ఆపన్న హస్తం అందించడమే ఏలూరు కతోలిక పీఠం ముఖ్య ఉద్దేశమని పీఠాధిపతి డాక్టర్ పొలిమేర జయరావు స్పష్టం చేశారు గురువారం స్థానిక జేవియర్ నగర్లోని బిషప్ హౌస్‌లో డాక్టర్ జయరావు పీఠాధిపత్య అభిషేక పదకొండవ వార్షికోత్సవ సందర్భంగా ప్రాంగణంలో పలు ప్రారంభోత్సవాలతోపాటు సేవా కార్యక్రమాలను నిర్వహించారు. తొలుత నూతనంగా ఏర్పాటుచేసిన ప్రాంతీయ దివ్యవాణి టీవీ కేంద్రంను ముఖ్యఅతిథులు హైదరాబాద్ కి చెందిన అగ్ర పీఠాధిపతులు డాక్టర్ కార్డినల్ పూల ఆంతోని, ఖమ్మం పీఠాధిపతులు డాక్టర్ సగిలి ప్రకాష్, మరొక అతిథి నల్లగొండ పీఠాధిపతులు మహా డాక్టర్ కరణం ధమన్ కుమార్ లతో కలిసి ప్రారంభించారు. అలాగే అమలోద్భవి ప్యారిష్ ప్రీస్ట్ ఫాదర్ మైఖేల్ ఆధ్వర్యంలో దివ్య సత్ప్రసాద ఆరాధన మందిర నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అలాగే సోషల్ సర్వీస్ సెంటర్ (ఎస్ఎస్‌సి) డైరెక్టర్ ఫాదర్ ఇమ్మానియేల్ ఆధ్వర్యంలో వరద బాధితులకు బియ్యం పంపిణీ చేసే లారీని జండా ఊపి బిషప్ జయరావు ప్రారంభించారు ఈ సందర్భంగాబిషప్ లారీని స్వయంగా నడిపి అందరిని ఆశ్చర్యపరిచారు. ఈ సందర్భంగా ఫాదర్ ఇమ్మానియేల్ మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాలతో,వరదలతో నిరాశ్రయులైన తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు మండలం, పశ్చిమగోదావరి జిల్లాలోని తణుకు మండలాల్లోని పలు వరద ప్రభావిత గ్రామాల్లోని 1500 కుటుంబాలకు ఒక్కొక్కరికి 5 కేజీల బియ్యాన్ని తక్షణ వరద సహాయం కింద అందిస్తున్నట్లు సోషల్ సర్వీస్ సెంటర్ డైరెక్టర్ ఫాదర్ ఇమ్మానియేల్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సెయింట్ జోసెఫ్ డెంటల్ కళాశాల కరస్పాండెంట్ ఫాదర్ జి.మోజస్, బిషప్ హౌస్ ప్రోక్యురేటర్ ఫాదర్ రాజు. ఫాదర్ తామస్ స్టీవెన్.. తదితర గురువులు పెద్దలు పాల్గొన్నారు.

– బిషప్‌కు ఘన సన్మానం –ముగ్గురుకి నూతన గురు పట్టాభిషేకం – కాగా జేవియర్ నగర్ లోని కతిడ్రల్ దేవాలయంలో గురువారం బిషప్ జయరావు పొలిమెరకు ఘన సన్మానం జరిగింది. బిషప్ గా బాధ్యతలు స్వీకరించి 11వ వార్షికోత్సవం జరిగిన సందర్భంగా చర్చిలో ఘన సన్మానం జరిగింది. కార్డినల్ పూల అంతోని,ఖమ్మంబిషప్‌సగిలి ప్రకాష్, నల్గొండ బిషప్‌కరణందమణకుమార్ బిషప్ జయరావును సత్కరించారు. ఈ కార్యక్రమంలో ముగ్గురిని నూతన గురువులుగా అభిషేకించారు.

# విద్యా సామాగ్రి పంపిణీ చేసిన 'మనకోసం మనం' సంస్థ



పోడూరు,మేజర్‌న్యూస్: మండలంలో జిన్నూరు గ్రామం నందు మనకోసం మనం స్వచ్ఛంద సేవాసంస్థ ఆధ్వర్యంలో గురువారం విద్యార్థులకు నోట్ పుస్తకాలు,పెన్సిళ్లు,పెన్నులు తదితర విద్యాసామగ్రిని పంపిణీ చేశారు . జిన్నూరు గ్రామ పరిధిలోని, జిన్నూరు జిల్లా పరిషత్ హైస్కూల్, ఎస్.ఆర్ పేట, భూపయ్య చెరువు, పెదపేట మెయిన్ స్కూల్స్, సాకిరేవుగుంట పాఠశాలలలో మాజీ సొసైటీ అధ్యక్షులు, టిడిపి సీనియర్ నాయకులు దేవళ్ళ ప్రసాద్ ఆర్థిక సహకారంతో 350 మంది విద్యార్థులకు నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులుపడాల పెద్దిరాజు మాట్లాడుతూ విద్యార్థులు ప్రతి ఒక్కరూ సేవా భావంతో మెలగాలని, కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. దాత దేవళ్ళ ప్రసాద్ కు సంస్థ తరపున ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. మనకోసం మనం సభ్యులు కలిశెట్టి కనకారావు పడాల కృష్ణవేణి, సిద్ధార్థ, దాసరి సత్యనారాయణ, యలకల శ్రీను ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఘనంగా జరిగిన ఆదరణ కూడిక



**పెనుమంట్ర,మేజర్ న్యూస్ :** మార్టేరు, వనంపల్లిలో ఘనమైన పరిచర్య చేసిన పాస్టర్. రెవ. ఆర్.విశ్వాస రావు కుటుంబ సభ్యులు సంఘ సభ్యులు ఆదరణ నిమిత్తము ఏర్పాటు చేయబడిన ఆదరణ కూడిక పెనుమంట్ర మండల యుపిఎఫ్,పంచ గ్రామముల యుసిఏ సేవకుల మధ్య అనేక విశ్వాసులు మధ్య పెనుమంట్ర మండలం యు పి ఎఫ్ గౌరవ అధ్యక్షులు వడ్డీ చిట్టి బాబు అధ్యక్షతన ఘనంగా జరిగినది, యు పి ఎఫ్ ప్రెసిడెంట్ రెవ. కె.డేవిడ్ రాజు, యు సి ఏ సెక్రెటరీ పి చిరంజీవి వాక్య సందేశం అందించగా, పాస్టర్ ఆర్ రాజ్ కుమార్ ఆరాధన, యుపిఎఫ్ వైస్ ప్రెసిడెంట్ ఏ థామస్, యుపిఎఫ్ జాయింట్ సెక్రెటరీ తానేటి ఏసురత్నం ప్రత్యేకమైన కీర్తనలు ఆలపించారు. పెనుమంట్ర మండల యుపిఎఫ్ కార్యవర్గ సభ్యులు పాస్టర్స్ వై డేవిడ్ రాజు, ఎం ఆనంద్ విజ్జి, వై జీవన్ కుమార్,ప్రముఖ పారిశ్రామికవేత్త గూటాల కనకరాజు,ఆదరణ వాక్యములు తెలియ చేశారు. కారెం.సింహాచలం,ఉన్నమట్ల మునిబాబు, మట్టా రాము తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు,అసిస్ట్ మినిస్ట్రీస్ డైరెక్టర్ తానేటి యేసు రత్నం ప్రార్ధన చేయగా, రెవ.జి.సామ్యేల్ జాన్సన్ (న్యూ లైఫ్ మినిస్ట్రీస్ డైరెక్టర్) ఆశీర్వాదం ఇవ్వగా పెనుమంట్రమండల యుపిఎఫ్ సెక్రటరీ బ్రదర్ బాలు,ఎం ప్రదీప్, జాయింట్ ట్రెజరర్ బుర్రా ఫ్రాన్సిస్ ఆశీర్వాద గీతముతో ఈ కార్యక్రమం ఘనంగా జరిగినది. అశేష విశ్వాసులు, సేవకులకు కుటుంబ సభ్యులు ప్రేమ విందులో పాల్గొన్నారు.

# నర్సాపురం ఎంపిడిఓ రమణారావు మృతి తీరని లోటు



**పాలకొల్లు,మేజర్ న్యూస్:** నరసాపురంలో పనిచేస్తూ ఇటీవల మృతి చెందిన ఎంపీడీవో ఎం.వి. రమణారావు మృతి తీరని లోటని పాలకొల్లు ఎంపీడీవో ఎం.అనుపమ అన్నారు. పాలకొల్లు మండల పరిషత్ కార్యాలయం నందు రమణారావు చిత్రపటానికి పూలమాలవేసి అంజలి ఘటించారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వృత్తిపట్ల అంకిత భావంతో పనిచేస్తూ రమణారావు ఆత్మహత్యకు పాల్పడి మృతి చెందడం డిపార్ట్మెంట్కు తీరనిలోటు అన్నారు. సంతాపం తెలిపిన వారిలో ఏవో కే గోవిందరాజులు, ఈవోపీఆర్డి కె.వైభవతి, ఎంఈఓ1గుమ్మల్ల వీరస్వామి, ఎంఈఓ 2ఆర్ఎన్‌విఎస్ శర్మ,పెదిదర సిబ్బంది పాల్గొన్నారు.

# ఒలింపిక్స్‌లో తెలుగు క్రీడాకారులు ఘన విజయం సాధించాలి

**ఏలూరు,మేజర్ న్యూస్:** ఈనెల 26 నుండి ఆగస్టు 12 వరకు ప్యారిస్‌లో జరుగుతున్న ఒలిపిక్స్‌లో భారత జట్టు 16 క్రీడాంశాలలో 117 మంది క్రీడాకారులతో బరిలోకి దిగుతుంది. అలాగే తెలుగు రాష్ట్రాల నుండి మూడు క్రీడాంశాలలో ఐదుగురు క్రీడాకారులు బి. ధీరజ్ (ఆర్చరీ), సాత్విక్ సాయిరాజ్, పి.వి.సింధు (బ్యాడ్మింటన్)జ్యోతికశ్రీ,యర్రాజ్యోతి(అథ్లెటిక్స్)లో పాల్గొంటున్నారు. వీరంతా విజయాలతో తిరిగి రావాలని పశ్చిమగోదావరి ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్ష,కార్యదర్శులు బడేటి వెంకటరామయ్య, ఆదిరెడ్డి సత్యనారాయణ వారికి హార్థిక శుభాకాంక్షలు తెలిపారు.

# ముంపు ప్రాంతాల పొలాలు పరిశీలించిన రైతు సంఘాల ప్రతినిధులు



**నరసాపురం,మేజర్‌న్యూస్ :** ఇటీవల కురిసిన వర్షాలకు నారుమడులు పాడైపోయిన పొలాలను రైతు సంఘాల ప్రతినిధులు గురువారం పరిశీలించారు.కురిసిన, భారీ వర్షాలకు, నష్టపోయిన రైతులకు, సంఘీభావంగా, రాష్ట్ర రైతు సంఘం నరసాపురం, డివిజన్, సర్వోదయ, రైతు సంఘం, నాయకులు సంయుక్తంగాకృష్ణ, పశ్చిమగోదావరి జిల్లా లోని పంట పొలాలను పరిశీలించి ప్రభుత్వం వెంటనే రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. భీమవరం, వీరవాసరం, నర్సాపురం మండలాల్లోని తాడేరు,మత్యపురి, కొప్పర్రు, సరిపల్లి తదితర గ్రామాల్లో పర్యటయించి,కౌలు రైతులకు, రైతులకు, మద్దతు ప్రకటించారు. రైతులనుఅడిగి నష్టం వివరాలను తెలుసుకున్నారు. ఎన్నికలసాకు చూపించి మురుక్కాలవాలలో తూడు తొలగించ లేదని, రైతులు రైతు సంఘాల ప్రతినిధులకు వివరించారు.ఈ కార్యక్రమంలో రైతు నాయకులు, పులకుడం వీర రాఘవులు,చినిమిల్లి వీరబాబు,కొనపరెడ్డిరంగారావు ,కలిదిండి గోపాలరాజు,నల్ల నాగేశ్వరరావు ,పాతపాటి,మల్లి రాజు, పుప్పాలవెంకటసుబ్బారావు,వెంకట భీమరాజు, తమ్మినేటి నాగేశ్వర రావు, మంతెన కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి అన్యాయం : సిపిఎం నిరసన

**నర్సాపురం,మేజర్ న్యూస్ :** రాజధాని నిర్మాణం కు అంచనాలు కేంద్ర బడ్జెట్‌లో కేటాయింపులుచేయకుండా ఆంధ్ర రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం అన్యాయం చేస్తుందని సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి ముచ్చర్ల త్రిమూర్తులు విమర్శించారు. గురువారం స్థానిక అంబేద్కర్ సెంటర్లో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పై నిరసన కార్యక్రమం నిర్వహించారు. మంగళవారం పార్లమెంట్లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో ఆంధ్రప్రదేశ్‌కి విభజన చట్టంలో హామీలు అమలు, రాజధాని నిర్మాణం, పోలవరం నిర్మాణంకు నిధులు కేటాయించడంతోపాటు విశాఖ రైల్వే జోన్,కడప ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం వంటి అంశాలతో కేంద్ర బడ్జెట్ ఉంటుందనీ గంపెడు ఆశలతో రాష్ట్ర ప్రజలు ఎదురు చూశారన్నారు.రాజధాని నిర్మాణానికి కేంద్ర బడ్జెట్‌లో నిధులు కేటాయించకుండా ప్రపంచ బ్యాంకు మల్టీ రీటర్స్ ఏజెన్సీలు ద్వారా ఆంక్షలు వడ్డీతోతో కూడిన అప్పులు ఇప్పిస్తాం తద్వారా రాజధాని




నిర్మాణం చేసుకోండి అని కేంద్ర ప్రభుత్వం చెప్పడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ పట్టణ మండల నాయకులు పొన్నాడరాము, పొగాకు నారాయణరావు,నోముల కొండ, కుక్కల శ్రీరామ్ మూర్తి,గుబ్బల నాగేశ్వరరావు, గుబ్బల చిన్ని, కడలి రవి,పొన్నాడ మల్లేష్, బుడితి ఇజ్రాయిల్ తదితరులు పాల్గొన్నారు.

# వాసవి మాతకు ఆషాడం సారే



**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్:** తాడేపల్లిగూడెం ఏలూరు రోడ్‌లో వేంచేసి ఉన్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి పంచాయతన క్షేత్రంలో అమ్మవారికి ఈరోజు గురువారం ఆషాడమాస సారె కార్యక్రమాన్ని గౌరవ అధ్యక్షులు మారం వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. పూర్వాధ్యక్షులు వబిలిశెట్టినటరాజ్ ప్రత్యక్ష పర్యవేక్షణలో పూర్వాధ్యక్షులు గమిని సుబ్బారావు ఇంటి వద్ద నుండి తాడేపల్లిగూడెం ఆర్యవైశ్య సంఘ ఉపాధ్యక్షులు కొండూరి శ్రీరామచంద్రమూర్తి దంపతుల ఇంటి వద్ద అల్పాహారం తీసుకుని అనంతరం మేళ తాళాలతో, భాజా భజేంద్రిలతో, తీన్మార్ డప్పులతో, వేదమంత్రాలు నడుమ వెండి రథంపై అమ్మవారి ఆషాడపు సారే కార్యక్రమం నిర్విఘ్నంగా కొనసాగింది. వేదమంత్రాల నడుమ వాసవి మాతను సుమారు 300 మంది ముత్తయిదువలు చీరలు, గాజులు, పసుపు కుంకాలు తియ్యటి పదార్థాలు , రకరకాల పిండి వంటలు, సలివిడి అమ్మవారికి సమర్పించారు. వేదమంత్రాలు నడుమ వివిధ రకాల వాయిద్యాలతో పెద్ద ఎత్తున మహిళలు వాసవి నామస్మరణ చేస్తూ ఉండగా అమ్మవారు ఆలయానికి చేరుకున్నారు. పూజాది కార్యక్రమాలు అనంతరం మాజీ అధ్యక్షులు గమిని సుబ్బారావు మహాలక్ష్మి దంపతుల దాతృత్వంతో ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ జరిగింది.

సుమారు1500 మంది ఈ అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈపూజాతికృతంలోపూర్వాధ్యక్షులు గ్రంధి సత్యనారాయణ, మండవల్లి చెన్నా నాగేంద్రరావు, కార్యదర్శి నున్న బాలత్రిపుర సుందర రావు, కోశాధికారిభోగవల్లిరమేష్,ఉపాధ్యక్షులుతట్టపర్తి మల్లికార్జున రావు, వాసవి పెయింట్స్ పెనుగొండ శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమ నిర్వహణలో వాసవి క్లబ్ అధ్యక్షులు నున్న ఆనంద్, కార్యదర్శి గుప్తా, కోశాధికారి రంగా వాసవి వనిత మహిళ సంఘాలు నాగలక్ష్మి, అచ్యుతలక్ష్మి, మండ పద్మ, కొండూరు దర్గా పలువురు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మహిళా సాధికారికత

## - బేటి బచావో బేటి పడావో పై అవగాహన



**ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్:** మండలంలోని గుండు గొలను కుంట గ్రామంలో అంగన్వాడి సెంటర్లో గురువారం ఉదయం 100 డేస్ స్పెషల్ క్యాంపెయిన్ – మహిళా సాధికారికత – బేటి బచావో బేటి పడావో పథకం గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఐసిడియస్ సూపర్వైజర్ మేరీ మాట్లాడుతూ గృహహింస చట్టం గురించి,వాళ్లకు చట్టపరంగా కల్పించే రక్షణ గురించి న్యాయస్థానం విచారణ విధానం గురించి అప్పీల్ గురించి అవ గాహన కల్పించారు. జిఎంఎస్ కే సుజనా మాట్లాడుతూ మహిళా సాధికారకత గురించి.. ఏ దేశంలోనైనా స్త్రీ ఆర్థిక రాజకీయ సామాజిక స్వావలంబన కలిగి ఉంటుందో ఆ దేశం అభివృద్ధి పథంలో పయనిస్తుందని కనుక ప్రతి మహిళ, స్త్రీ తనకి ఆసక్తి ఉన్న రంగంలో నైపుణ్యం సాధించాలి అని తెలియజేశారు. ఇది ఒక సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరు తీసుకునేలా బాలిక శిశు జనాలను పెంచుటకు ఈ పథకం నిర్దేశించబడినది అని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గుండుగొలనుకుంట సచివాలయ పరిధిలోని,అంగన్వాడి టీచర్లు,ఆశా వర్కర్లు,సూపర్వైజర్ మేరీ, జిఎం ఎస్.కె లక్ష్మి సుజన,గ్రామ మహిళలు పాల్గొన్నారు.

# మార్కెట్ యార్డ్ చైర్మన్ బిఎస్సార్‌కి ఇవ్వాలి





కైకలూరు,మేజర్ న్యూస్: మార్కెట్ యార్డ్ చైర్మన్ నామినేటెడ్ పదవిని అఖిల భారతీయ యాదవ యువజన రాష్ట్ర అధ్యక్షులు, ప్రజా సేవా తత్పురుడు బూరు బోయిన శ్రీనివాసరావు (బిఎస్సార్) కు కేటాయించాలని కైకలూరు ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ ను గురువారం విజయవాడ లోని ఆయన కార్యాలయం నందు యాదవ సంఘం పెద్దలు కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యం ప్రజల్లో ఉంటూ ఆపద అన్నవారికి లేదనకుండా తన వంతు సాయం చేస్తున్న బిఎస్సార్ కు కేటాయించమని ఎమ్మెల్యేని కోరగా దానికి ఆయన సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో యాదవ సంఘ పెద్దలు గౌరిపర్తి సుబ్బారావు,గంగుల యేసురాజు,గౌరిపర్తి నాగేశ్వరావు, దొడ్డాకుల పూర్ణచంద్రరావు,చేబోయినశ్రీనివాస్,నగుళ్ళవీర రాఘవులు, నగుళ్ళ మహాలక్ష్మయ్య, నగుళ్ళ బాలాజీ,దొడ్డకుల సుబ్బయ్య,తదితర యువత పాల్గొన్నారు.

# ఏలూరు ఆర్‌సిఎం పీఠాధిపతి జయరావు పొలిమేరకు ఘన సత్కారం





**పెదవేగి,మేజర్‌న్యూస్:** సెయింట్ జోసెఫ్ దంత కళాశాలలో చైర్మన్,ఏలూరు కతోలిక పీఠాధిపతులు, విశాఖపట్నం అగ్ర పీఠం పరిపాలన అధికారి మోస్ట్ రెవరెండ్ బిషప్ జయరావు పొలిమేర ఏలూరు పీఠాధిపతులుగా అభిషేకం పొంది 11వ సంవత్సరా వార్షికోత్సవం జరుపుకొంటున్న సందర్భముగా కళాశాల కరస్పాండెంట్ సెక్రెటరీ ఫాదర్ జి.మోజెస్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హైదరాబాద్ అగ్ర అధిపతులు కార్డినల్ పూల అంతోని, నల్గొండ పీఠాధిపతులు కరణం దామన్ కుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ కళాశాల కరస్పాండెంట్ ఫాదర్ పి జాకబ్ గంట కళాశాల అడ్మినిస్ట్రేటర్ ఫాదర్ ఏలూరు పీఠం ఛాన్సలర్ ఫాదర్ బాబు జార్జ్ కళాశాల ప్రిన్సిపాల్ స్లీవరాజు దంత వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ అనురాధ డాక్టర్ అరుణ్ కళాశాల సిబ్బంది విద్యార్థులు బిషప్ జయ రావుని ఘనంగా సత్కరించారు. తనంతరం కళాశాల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించినారు.

# బాలలు, మహిళా చట్టాలపై అవగాహన అవసరం



పెనుగొండ,మేజర్‌న్యూస్: ఆధార్ క్యాంపును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలనిఎనుగొండ సర్పంచ్ నక్క శ్యామల సోని కోరారు.ఐసిడిఎస్ ఆధ్వర్యంలో మిషన్ శక్తి 100 రోజుల కార్యక్రమాన్ని చెరుకువాడ జడ్పీ స్కూల్ నందు,పెనుగొండ పంచాయతీ నందు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 0 నుంచి 5 సంవత్సరాల లోపు చిన్నారులకు ఆధార్ నమోదుకు ఇది మంచి అవకాశమని అన్నారు. ప్రతి వ్యక్తి ఆధార్ తప్పనిసరిగా కలిగి ఉండాలని అన్నారు.ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎం.విజయ కుమారి మిషన్ శక్తి 100 రోజుల కార్యక్రమం గురించి వివరించారు.మహిళా చట్టాలు,బాలల హక్కులపై ఆవశ్యకత చాలా అవసరమన్నారు.

ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం పి.భరణి కుమార్, అంగన్వాడి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# కౌలు రైతులకు బ్యాంకు రుణాలు అందించాలి



**పెదవేగి,మేజర్ న్యూస్:** జిల్లాలో అర్హులైన కౌలు రైతులలందరికి ఖరీఫ్ సీజన్‌ని పురస్కరించుకుని బ్యాంకుల ద్వారా ఋణాలందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా వ్యవసాయ శాఖాధికారి హాబీబ్ భాషా అన్నారు. గురువారం పెదవేగి మండలం కొప్పాక గ్రామంలో వ్యవసాయ శాఖ సిబ్బంది ద్వారా కౌలు రైతు కార్డులున్న రైతుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.గ్రామంలో ఉన్న గ్రామీణ గోదావరి బ్యాంకు మేనేజర్‌ని హాబీబ్ భాషా స్వయంగా కలిసి బ్యాంకు పరిధిలోఉన్నకొప్పాక,బి.సింగవరం,పినకడిమి పెడకడిమి, అంకన్న గూడెం, అమ్మపాలెం,భోగాపురం తదితర గ్రాసమాలలో అర్హులైన కౌలు రైతు కార్డులున్న ప్రతి కౌలు రైతుకు వ్యవసాయ రుణాలు అందించాలని కోరారు.